# ఘనంగా లయోలా స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి. మార్చి 08 (నినాదం న్యూస్):** 50 ఏళ్లుగా ఎలాంటి వివాదం లేకుండా యాజమాన్యం లయోలా పాఠశాలను నిర్వహించి విద్యను అందించడం అద్భుతమైన విషయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం లయోలా స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు 1975–2025 బ్యాచుల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. చిన్ననాటి లయోలా పాఠశాలలో చదివిన మిత్రులు కలుసుకొని సంతోషాలు పంచుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందని తెలిపారు. బాల్యం నాటి మధుర క్షణాలను జ్ఞాపకాలను గుర్తుచేసుకోనేలా ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. లయోలా పాఠశాల ప్రారంభంలో గ్రామీణ ప్రాంతాల్లో డ్రాప్ ఔట్స్ ఎక్కువగా ఉండేవని, మంచి విద్యను అందిస్తూ వివిధ రంగాల్లో ఎంతోమందిని స్థిరపడేలా పాఠశాల యాజమాన్యం చేసిన కృషి ఎనలేనిదన్నారు. విద్య అనేది విజ్ఞానాన్ని, వివేకాన్ని, మనిషిని, మేధావిగా, ఉన్నతమైన వ్యక్తులుగా ఉండేలా దోహదం చేస్తుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. ఆయా బ్యాచ్ లకు చెందిన విద్యార్థులు తమ తమ గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మధురమైన క్షణాలను ఆస్వాదించారు. కార్యక్రమంలో లయోలా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ లూయి దాస్, ప్రిన్సిపల్ ఫాదర్ సునీల్, కోర్ కమిటీ ప్రెసిడెంట్ ఆకారపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్, సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ పారిశ్రామికవేత్త చలసాని శ్రీనివాసరావు, రాచర్ల కమలాకర్, లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ కోర్ కమిటీ నాయకులు ఎం, జావీర్ అమల్, జి, కృపారావు, పి, ఆనంద, రావు వెంకట్ రెడ్డి, బానోతు శ్రీధర్, ఎస్, శంకర్,వి, సైదిరెడ్డి, బి, పురుషోత్తం రెడ్డి, గుర్రం సత్యనారాయణ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్, సైధి రెడ్డి, మద్ది శ్రీనివాస్ యాదవ్, బూర శేఖర్, శ్రీధర్, పూర్వ విద్యార్థులు విద్యార్థిని, విద్యార్థులు వేలాది మంది పాల్గొన్నారు.

## వంగర ఆసుపత్రిలో.. మహిళా దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య



**భీమదేవరపల్లి, మార్చి 8 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర లోగల ప్రభుత్వ ఆసుపత్రిలో వరల్డ్ ఉమెన్స్ డే సందర్భంగా మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య పాల్గొన్నారు. ఆసుపత్రి వైద్యుల బృందం మహిళలు జీవితంలో వివిధ దశలలో ఎదుర్కొంటున్న సవాళ్ళ ను గూర్చి ఆసుపత్రి సిబ్బందితో నిర్మించి విడుదల చేసిన లఘు చిత్రం అందరిని ఆకట్టుకోగా, దాని నిర్మించిన వైద్యులను పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గర్భిణులను, సిబ్బంది సన్మానించి వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, డాక్టర్ రాజశేఖర్, రవీందర్ రెడ్డి, హెడ్ నర్స్ అరుణ, సూపర్వైజర్స్, వాణి, మోహన్, ఆశ కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ డెయిరీ బ్రోచర్ ఆవిష్కరణ

- డెయిరీ మహిళా సిబ్బందికి పురస్కారాలు





**భీమదేవరపల్లి మార్చి 8 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోగల ముల్కనూర్ మహిళా డెయిరీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమితిలో అధిక పాలు సరఫరా చేసిన సభ్యులకు బహుమతులు అందజేయడం జరిగింది.డెయిరీ చరిత్ర పనిచేసే విధానం అందిస్తున్న సేవలు తెలిపే కొత్తగా తయారు చేయించిన డెయిరీ బ్రోచర్లను అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జనరల్ మేనేజర్ మారుపాటి భాస్కర్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు. డెయిరీ మహిళా సిబ్బంది నలుగురికి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రజిత, కొండం సుజాత, సులోచన, శోభ రాణి, జంపాల రాజేశ్వరి, రజిత రమాదేవి, అరుణ, డెయిరీ పాలకవర్గం సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

- భర్త ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు



**భీమదేవరపల్లి, మార్చి 8 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో వివాహిత అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొత్తకొండకు చెందిన దయ్యాల స్వప్న ( 24) మార్చి 7న ఇంటి నుంచి తన తల్లి ఆరోగ్య బాగలేదని,తల్లి దగ్గరికి వెళుతున్నానని భర్తకు చెప్పి వెళ్లిపోయింది. సాయంత్రం అయినా తర్వాత తన మామ ఓదులు కు ఫోన్ చేసి కూతురు స్వప్న వచ్చిందా అని ఆరా తీయగా ఇక్కడికి రాలేదని చెప్పారు, దాంతో స్నేహితులు బంధువుల వద్ద కూడా తెలుసుకున్నారు, తెలిసిన వారి దగ్గరికి ఎవరి దగ్గరికి రాలేదని తెలపడంతో భర్త సతీష్ ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబా తెలిపారు. ఆచూకీ తెలిసినవారు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు.. పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- లేనిపక్షంలో మార్చి 15 నుంచి విధులు బహిష్కరిస్తాం
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల, మార్చి 08 (నినాదం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు నాగేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహా గ్రీన్ ఛానల్ ద్వారా జనవరి 1 నుండి ప్రతి నెల చెల్లిస్తామని, చెప్పి ప్రభుత్వం మాట ప్రకారం వెంటనే వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీఓలలో నిలిచిపోయిన బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని, గ్రామపంచాయతీ బ్యాంకు ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని, ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఒక పూట పని విధానం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో మార్చి 15 నుంచి విధులు బహిష్కరించి ఆందోళన, పోరాటాలకు సిద్ధమవుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ డివిజన్ మహిళా కన్వీనర్ సుజాత ఉపాధ్యక్షులు నాగేష్, భూపాల్,స్వామి, రామ్ చందర్, మనీలా,సుజాత, గట్టయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఉద్యోగులు.. సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి




**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 8 (నినాదం న్యూస్):** మహిళా ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు.శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని లో శనివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని మహిళ ఉద్యోగులతో కేక్ కట్ చేయించారు. అనంతరం మహిళ ఉద్యోగులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు, ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని సింగరేణిలో కూడా వాళ్ళ ప్రతిభను చాటి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఆర్కే 7 గనిలో ఉత్పత్తికి తోడ్పడుతున్న ఉద్యోగులకు బహుమతులు ప్రధానం చేశారు, రానున్న 24 రోజుల్లో ఆర్కే 7 గనిలో 100% ఉత్పత్తికి ఉద్యోగులందరూ సమిష్టి కృషితో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ రాజేందర్ గారు, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు గారు, గ్రూప్ ఇంజనీర్ రవి చరణ్ గారు, గని మేనేజర్ తిరుపతి, రక్షణ అధికారి సంతోష్ రావు గారు, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీష్ రావు గారు, ఫిట్ ఇంజనీర్ ప్రవీణ్ గారు, రమేష్, అండర్ మేనేజర్లు రవీందర్, రాము, ఫిట్ సెక్రటరీ మారేపల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.


## బాలల సంరక్షణకు చర్యలు



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 8(నినాదం న్యూస్):** జిల్లాలో బాలల సంరక్షణ దిశగా ప్రత్యేక దృష్టి సారించి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో బాలసదనం భవనం నిర్మాణానికి డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 1. 34 కోట్లతో మిషన్ వాత్సల్య నిధులతో నూతన బాల సదనం భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా బాల సదనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాలలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మాజీ చైర్మన్ సుర్మిల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జడ్జి రవి





**చెన్నూర్, మార్చి 8 (నినాదం న్యూస్):** చెన్నూరు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.. స్త్రీ లేకపోతే సృష్టి లేదు...ప్రతి స్త్రీ ని గౌరవించాలి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరుతూ మహిళ దినోత్సవ సందర్భంగా ఎస్సై శ్వేత మరియు ఇతర మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన జూనియర్ సివిల్ జడ్జి పర్వతనేని రవి.. మహిళా దినోత్సవ కార్యక్రమంలో జడ్జి యవాదులు పాల్గొన్నారు

## సంఘమిత్రను సత్కరించిన డీఎంహెచ్ఓ బాలాజీ



**ఆళ్లపల్లి, మార్చి 8 నినాదం న్యూస్ :** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని డిప్యూడి డిఎంహెచ్ఓ బాలాజీ ప్రోగ్రాం ఆఫీసర్స్ స్పందన, మధువరన్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పాల్వంచ డిప్యూడి డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా చైతన్య సదస్సులో భాగంగా ఆళ్లపల్లి ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్రను డిఎంహెచ్ఓ బాలాజీ శాలువాతో సత్కరించి సీల్డ్ అందజేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**మహేశ్వరం, మార్చి 8 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేడుకల్లో పాల్గొని మహేశ్వరం నియోజకవర్గం మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన గారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో ఘనంగా సత్కరిస్తూ కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం హం లోని చైతన్యవంతులయ్యారని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అనేక సంక్షేమం పథకాలు అమలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి మహిళా శక్తి నిలిచారని కొనియాడారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పింఛన్లు ఇందిరమ్మ డబల్ బెడ్ రూమ్లో ఇల్లు మహిళల పేట అందజేస్తున్న అన్నారు మహిళల రక్షణ కోసం సి టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు మహిళల సాధికారిత కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని కేఎల్ఆర్ మహిళలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 970 కేసులు పరిష్కారం




**చేవెళ్ల మార్చి08(నినాదం న్యూస్):** జాతీయ న్యాయ సంస్థ ఆదేశాల మేరకు చేవెళ్ళ కోర్ట్ లో మార్చి 03న మొదలైన జాతీయ లోక్ అదాలత్ 08 శనివారం ముగిసింది. సీనియర్ సివిల్ జడ్జ్ దశరథ రామయ్య, రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జ్ సాంబశివ నేత్రుత్వంలో 6 రోజులపాటు జరిగిన ఈ లోక్ అదాలత్ లో మొత్తం 970 కేసుల పరిష్కారం అయ్యాయి. ఈ మొత్తం కేసులకు గాను క్లయింట్స్ నుండి రూ.14 లక్షల 24 వేల 3 వందల 80 రూపాయల రుసుము చెల్లించగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు.చేవెళ్ళ ట్రాఫిక్ సిఐ వెంకటేశం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి సెక్రెటరీ సత్యానందం, వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ రెడ్డి, లీగల్ కౌన్సిల్ కుమార్, మెంబర్స్ మల్లేష్ గౌడ్, అడ్వకేట్స్ పాండురంగారెడ్డి, రవీందర్ రెడ్డి, సీనియర్ సూపరిండెంట్స్ మహిపాల్ గౌడ్, కృష్ణవేణి, లీగల్ సర్వీస్ స్టాప్ నెంబర్స్ అనిల్, నర్సింలు, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందిని

## సత్కరించిన పట్టణ సీఐ రవీందర్



**చెన్నూర్, మార్చి 8 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చెన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ లకు శాలువా తో సత్కరించిన సీఐ రవీందర్.. పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో మహిళా పీసీ లు ఎస్సై సుబ్బారావు కానిస్టేబుల్ లు పాల్గొన్నారు

## పట్టుదలే.. లక్ష్మీ ప్రసన్నకు కొండంత అండ



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 7(నినాదం న్యూస్):** నేటి ప్రపంచంలో సర్కార్ కొలువు సాధించాలంటే ఎంతో కష్టపడాల్సి వస్తుంది. గోదావరిఖనికి చెందిన లక్ష్మీ ప్రసన్న రెండు ఉద్యోగాలకు ఎంపికై మరో ఉద్యోగానికి ప్రయత్నం చేస్తున్నారు. ఏ ఉద్యోగమైనా పట్టుదలతో చదువుతూ విజయం సాధిస్తుంది. ప్రస్తుతం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆమెపై ప్రత్యేక కథనం.. గోదావరిఖని కి చెందిన మంచికట్ల మంజుల -విఠల్ దంపతుల పెద్ద కుమార్తె లక్ష్మిప్రసన్న. తండ్రి మొబైల్ షాప్ నడిపిస్తుండగా, తల్లీ ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పని చేస్తుంది. చిన్ననాటి నుండి పట్టుదలతో చదివి ముందుకు సాగింది. మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసింది. తొలి ప్రయత్నంలోనే 2019 సంవత్సరంలో గ్రూపు-4, ఎస్సై రెండు ఉద్యోగాలకు ఎంపికైనారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే రెండు ఉద్యోగాలు సాధించానని ఆమె పేర్కొన్నారు. శ్రవణ్ కుమార్ తో వివాహం జరిగింది. ఒక బాబు ఉన్నారు. ప్రస్తుతం గ్రూప్ -1 ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా సన్నదం అవుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు లక్ష్మీ ప్రసన్న.

